కదం తొక్కుతాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని గెలిపించుకుంటాం

కాంగ్రెస్ నేతల కుట్రలను ఛేదిస్తాం

చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించుకుంటామంటున్న బీసీ సంఘాల నాయకులు

చేవెళ్ల లోక్‌సభ పోరాట పథంలో కదం తొక్కుతామని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తామంటున్నారు. బీసీల దశ, దిశను మార్చి అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నారు. పార్టీలు, గుర్తులతో సంబంధం లేకుండా చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించి తీరుతామని ఘంటాపథంగా చెబుతున్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని, ఇప్పటివరకు ఓటు బ్యాంకుగానే చూసిన కాంగ్రెస్ వంటి పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు.

- రంగారెడ్డి, మే 8 (నమస్తే తెలంగాణ)

బీసీలు చైతన్యాన్ని చాటాలి..

- ఆలూరి కుమార్, మాజీ సర్పంచ్ ,ఎల్కగూడ, మొయినాబాద్

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైనది. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు చెట్టుకొకరు పుట్టకొకరు కావడంతో ఐక్యత కొరవడింది. బీసీలు ఎవరికి వారు చీలిపోవడంతో రాజ్యాధికారం దిశగా వెళ్లడం లేదు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీ నేత కాసానికి ఓటు వేసి గెలుపించుకుందాం.

హ్యాట్రిక్ విజయం..బీఆర్ఎస్‌దే..

- ఆలూరి రమేశ్, కుతుబుద్దీన్‌గూడ, మొయినాబాద్

చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. బీసీలు రాజకీయాల్లో ఎదిగేందుకు ఇది మంచి అవకాశం. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో పట్టం కట్టి బీసీల బాలాన్ని చూపాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ అగ్రవర్ణాల వారు రాజ్యాధికారాన్ని చేపడుతున్నారు. అందువల్ల ఇప్పుడు బీసీలందరూ ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన సత్తాను చాటాలి.

బీసీలు సంఘటితం కావాలి..

- పాలెమోని శ్రీలతాశ్రీహరి గూడూరు, కందుకూరు

బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి. ఆయనకు బీసీల సమస్యలు తెలుసు. అందువల్ల వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. బీసీలందరూ పార్టీలకతీతంగా సంఘటితం కావాల్సిన సమయం వచ్చింది. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తాను చాటుదాం.

జెండాలను పక్కనబెట్టాలి..

-పాన్న అంజయ్య, ఆకులమైలారం ,కందుకూరు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల ఎంపీ టికెట్ కేటాయించిన తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. వచ్చిన అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకుని..కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు తగిన గుణపాఠం చెప్పాలి. అందుకు బీసీలందరూ పార్టీలకతీతంగా.. జెండాలను పక్కనబెట్టి సంఘటితం కావాలి.

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తాం

- రమేశ్, మున్నూరు కాపు సంఘం నాయకుడు శంషాబాద్

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపించుకుని మన సత్తాను చాటుదాం. ఎన్నో ఏండ్ల తర్వాత బీసీ నేతకు చేవెళ్ల నుంచి పోటీ చేసే అవకాశాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కల్పించడం సంతోషకరం. అందువల్ల బీసీలందరం ఏకమై కాసానిని గెలిపించి మన సత్తా.. ఐక్యతను చాటుదాం..

కారు గుర్తుకు ఓటేయాలి..

-సురేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు శంషాబాద్

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ కేటాయించడం అభినందనీయం. 96 కులాలను ఏకతాటిపైకి తెచ్చిన బీసీ నేతకు పార్టీలకతీతంగా ఓటు వేసి గెలిపించుకోవాలి. కాసానిని గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి.

సమస్యలు పరిష్కారమవుతాయి..

- విఠల్, పూలపల్లి గ్రామం, నవాబుపేట

బీసీలందరం ఐక్యంగా ఉండి ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కాసానిని గెలిపించి బీసీల ఐక్యతను చాటుదాం. ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌లో ఉంటే మన సమస్యలూ పరిష్కారమవుతాయి.

ఐక్యతను చాటాలి

పార్లమెంట్‌లో బీసీల గళాన్ని వినిపించాలంటే కచ్చితంగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలి. బీఆర్ఎస్ అధినేత బీసీ నాయకుడికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరం సద్వినియోగం చేసుకోవాలి. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. **- కృష్ణ, పూలపల్లి గ్రామం, నవాబుపేట మండలం**

బీసీ అభ్యర్థిని గెలిపిస్తాం..

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కొన్నేండ్లుగా అగ్రవర్ణాల వారు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. అలాంటి నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటి తీరుతాం. పార్లమెంట్‌లో బీసీల తరపున మాట్లాడే అవకాశాన్ని కాసానికి ఇవ్వాలి. **- సున్నల తిరుపతియ్య, కామునిపల్లి, కులకచర్ల**

కాసాని గెలుపు ఖాయం

నిస్వార్థంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. స్వలాభం కోసం పార్టీలు మారి, టికెట్లు తెచ్చుకున్నంత మాత్రాన ప్రజలు ఆదరిస్తారనుకోవడం అవివేకం. తప్పుడు మాటలు, వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే నాయకులకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారు. జడ్పీవైస్‌చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి.

- వరిగి అశోక్, చౌడాపూర్, కులకచర్ల

కాసానికి పూర్తి మద్దతు

బీసీల ఐక్యతతో చేవెళ్ల లోక్‌సభలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగుర వేస్తాం. బీసీల సత్తాను కాంగ్రెస్ పార్టీకి మూపుతాం. కులాలను కించపరిచేలా మాట్లాడటం, బీసీలను చిన్న మూపు చూస్తే సహించేదిలేదు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు పూర్తి మద్దతు ఇస్తాం.

-దొంతి శ్రవణ్ కుమార్, గంగారం, మాడాపూర్

కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం..

బీసీలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ లాంటి పార్టీలకు మన బలమేంటో చూపుద్దాం. అందరం ఏకమైతే దేనినైనా సాధించొచ్చు. కాసాని లాంటి నాయకుడు పార్లమెంట్‌లోకి వెళ్తే నిరుపేదల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీలందరూ కలిసికట్టుగా కాసాని జ్ఞానేశ్వర్ వెంటే ఉండాలి. బీసీ నాయకుడిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. **- సతీష్‌కుమార్ కొర్రర్, మియాపూర్**

బీసీల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

ఈ ఎన్నికలు బీసీల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. అందువల్ల ప్రతి బీసీ బిడ్డా ఆలోచించి ఓటు వేయాలి. బీసీలకు గుర్తింపు తెచ్చిన కాసానిని గెలిపించి మన ఐక్యతను చాటాలి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల టికెట్ కేటాయించడం గొప్ప విషయం. అందువల్ల పార్టీలకతీతంగా ఏకమై కాసానిని పార్లమెంట్‌కు పంపిద్దాం. **- అనంతయ్య, గొట్టిగఖుర్ధు, బషీరాబాద్.**

బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు ప్రాధాన్యమున్నది. ఆ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. కాసానిని గెలిపించి చరిత్ర సృష్టించాలి. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో పార్టీల నిర్ణయాల్లో మార్పు రావాలి. బీసీలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలంటే కాసాని గెలుపు ఒక్కటే మార్గం. ప్రతి బీసీ బిడ్డా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. కాసాని గెలుపు.. బీసీల ఐక్యతకు మలుపు కావాలి.

- అన్నపూర్ణ వైస్ ఎంపీపీ, బషీరాబాద్

రేవంత్‌రెడ్డి ప్రజలను మోసగించారు..

- **కాసానిని గెలిపించండి..**
- **మహేశ్వరం రోడ్‌షోలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**

మహేశ్వరం రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, పక్కన బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్

బడంగ్‌పేట,మే 8 : అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను మోసగిస్తున్నారని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మహేశ్వరం మండలకేంద్రంలో మంగళవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోలో భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడారు. బీసీలు అంతా ఏకమై బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓట్లు వేస్తే మోసపోయో ప్రమాదం ఉందన్నారు. కల్యాణ లక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. మహిళలకు స్కూటీలు ఇస్తామని ఎందుకివ్వలేదని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి ప్రజల ముందు కదలాడుతున్నదన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి చేవెళ్లకు చేసిందేమీ లేదన్నారు. దేవుని పేరుతో ఓట్లు అడుగుతున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. మాజీ ఎమ్మెల్సీ స్వామిగౌడ్ మాట్లాడుతూ 96 బీసీ కులాలు ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు మెరుగైన సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజునాయక్, చంద్రయ్య, ఏ. చంద్రయ్య సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేవెళ్ల అభివృద్ధికి కాసానికే ఓటెయ్యండి

ఆర్కేపురం : చేవెళ్ల ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీల గెలుపుతో తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి న్యాయం జరగదన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అధిక నిధులు రాబట్టుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే నట్టేట ముంచుతారని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. చేవెళ్లలో తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. మాజీ సీపీఐ నాయకుడు, మీర్‌పేట్ మాజీ సర్పంచ్ ఆర్.గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, సుశీలారెడ్డి, నాయకులు అంకిరెడ్డి, అరవిందకుమార్, కొండల్‌రెడ్డి, అశోక్, రిషి పాల్గొన్నారు.

ప్రాంతీయ పార్టీలతోనే అభివృద్ధి..

ప్రాంతీయ పార్టీలతోనే అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఇంటూరి అంకిరెడ్డి, అరవిందకుమార్, కొండల్‌రెడ్డి అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా బుధవారం వారు హుడా ఎంప్లాయీస్ కాలనీ, క్రాంతినగర్, సాయినగర్‌కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సుశీలరెడ్డి, రిషి, పి.రాజు, సుధామ, తదితరులు పాల్గొన్నారు.

క్రాంతినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, చిత్రంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్వామిగౌడ్

బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించండి

- **ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**
- **పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో ప్రచారం**

సరూర్‌నగర్ ఇందిరాప్రియదర్శిని పార్కులో స్థానికులతో కలిసి యోగా చేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఎల్బీనగర్, మే 8 : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డినే గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితోపాటు కలిసి యోగా చేసిన అనంతరం వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్నన్ని పార్కులు దేశంలో ఏ నియోజకవర్గంలో లేవన్నారు. ఇందిరా ప్రియదర్శినీ పార్కులోనూ మిగిలిన పనులను పూర్తి చేస్తామన్నారు. చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గం విశేష అభివృద్ధి సాధించిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడు లక్ష్మారెడ్డి అని, ఆయన్ను గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మల్కాజిగిరి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షుడు వర ప్రసాద్‌రెడ్డి, తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర, జగన్నాథ్‌రెడ్డి, కుమార్, టింకూ, ఆశిష్, రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడు.. రాగిడినే గెలిపించండి..

చంపాపేట : పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బుధవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శుభం కన్వెన్షన్ హాల్‌లో పలు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... ఉప్పల్ వాసి, ప్రజలందరికీ అందుబాటులో ఉండే నేత రాగిడి లక్ష్మారెడ్డి అని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎంపీగా లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు మధుసూదన్‌రెడ్డి, కృష్ణ మాచారి, అంజిరెడ్డి, పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, నాయకులు రాఘవాచారి, సదానంద్‌రెడ్డి, రవిముదిరాజ్, వివిధ కాలనీలవాసులు పాల్గొన్నారు.

కాలనీల సంక్షేమ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

BEFORE THE ADMINISTRATOR- GENERAL-STATE SUCCESSION COURT (FOR THE STATE OF TELANGANA)
(Testamentary & Intestate Jurisdiction)
AT HIGH COURT, HYDERABAD (DISTRICT JUDGE CADRE)
C.A.No. 07 of 2024

Between:
B. R. Suma & 3 others .... Petitioners
AND
The Branch Manager, UCO Bank, L.B Nagar Branch, Hyderabad & All concerned ... Respondents

NOTICE

The above named Petitioner/Petitioners have filed the above C.A.No. 07 of2024 for grant of Succession Certificate/Letter of Administration U/s.29 of the Administrator General Act, 1963 in their favour for an amount of Rs. 7,46,525.447 and Rs. 36, 114.08/- which are standing in the name of the Deceased R. Narahari Achari and Parimala respectively to be effected by the respondents. The said C.A., stands posted on 16-06-2024 at 11 :00 A.M. If anybody have got any objection for grant of the above relief in favour of the said Petitioner/Petitioners they may file an objection before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.

(By order of the Administrator General Court)
Sd/- **B. Ramulu & V.Vinod**
Advocates for the Petitioners
O/o # H.No. 3-6-388, Flat No. 201, Gangothri Apartments, Street No.3, Himayathnagar, Hyd-500029
Cell: 9704600497

PUBLIC NOTICE

GENERAL PUBLIC are hereby informed that our client **Ramaswamy Raji Reddy** son of **R.Bhoopal Reddy Reddy**, R/o Plot No.14, H.No.3-14-124/1, Opp: Relience Fresh, Vivekanda Nagar, Mansoorabad, L.B.Nagar, Hyderabad-500 070 is the absolute Owner and possessors of the Plot No.22, admeasuring 111 Sq.yards in Sy.No. 141/A, Near Bank Colony, Situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy Dist. The same was Purchase through registered sale deed No. 3898/2021 dated 22.03.2021. That my Client has lost Original Link document of scheduled property i.e., Registered Sale Deed No. 2338/2003 dated 21.02.2003, 1079/2005 dated 23.02.2005, AGPA No. 20981/2006 dated 20.11.2006. That my client has made all efforts to trace the said document but could not trace out, in spite of best efforts. If Any person/s, bank, institution etc. have any objection, claim, lease, easement, mortgage title etc, over the schedule property they are hereby called upon to approach the undersigned with all documentary proof within 7 days from the date of this publication, Otherwise our client will complete the sale transaction and any claims, objections raised thereafter will not be entertained and will be deemed void.

SCHEDULE OF PROPERTY

All that the Plot No.22, admeasuring 111 Sq.yards in Sy.No. 141/A, Near Bank Colony, Situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy Dist Telangana State and bounded by

North : Plot No.22A.
South : 60 fts Wide Z.P.Road.
East : Plot no. 21
West : 10fts Passage.

K.Uma Maheswara Rao, LLM
Advocate,
H.No.1-7-100/1/8, Reddy enclave, Old Alwal, Secunderabad-10.
Mobile NO. 9394766138.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

- **హయత్‌నగర్ ప్రచారంలో లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిత**

హయత్‌నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న రాగిడి రజితలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

హయత్‌నగర్, మే 8 : బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి రాగిడి రజిత లక్ష్మారెడ్డి అభ్యర్థించారు. బుధవారం రాత్రి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ, బంజారా కాలనీ, రంగనాయకులగుట్ట కాలనీల్లో రాగిడి రజిత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుడు అదృశ్యం

అదృశ్యమైన వెంకటప్ప(ఫైల్)

సైదాబాద్, మే 8 : మానసిక వికలాంగుడు అదృశ్యమైన సంఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. సైదాబాద్ రెడ్డిబస్తీలో పోతుల వెంకటప్ప(50) పద్మ దంపతులు నివసిస్తున్నారు. వెంకటప్ప మేస్త్రీగా పనిచేస్తూ జీవిస్తుండగా కొన్నేళ్ల క్రితం ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు గాయాలై ఆ తర్వాత మానసిక వికలాంగుడయ్యాడు. దీంతో వెంకటప్ప ఇంటి వద్దనే ఉంటుండగా భార్య పద్మ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నది. అయితే గత నెల 29న పద్మ కూలికి వెళ్లగా ఇంటి వద్ద ఉన్న వెంకటప్ప ఎవ్వరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. వివిధ ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం రాత్రి సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మలక్‌పేట, మే 8 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మలక్‌పేట పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు పీవీఆర్ మాల్ వద్ద సబ్ రోడ్డుపై తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న సుమారు 45 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న వారు అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, నల్ల ప్యాంటు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని మలక్‌పేట పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదానం

మలక్‌పేట, మే 8 : చైత్ర అమావాస్యను పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరివాది లక్ష్మీనారాయణ తెలిపారు. అధ్యక్షుడుఏ ప్రొద్దటూరి రవీందర్, ఉపాధ్యక్షులు తోట వెంకయ్య, మధుసూదన్, నిర్మలేశ్, ప్రధాన కార్యదర్శి రామనాథం, శ్రీనివాస్, వెంకటేశం, రమేశ్, సుధాకర్, సూర్యప్రకాశ్, మురళి, శ్రీకంఠం పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బ